# పత్రికా  ప్రకటన

## ప్రజారంజకంగా పాలన అందించిన వ్యక్తి డా. వై.ఎస్.ఆర్

## పేదల గుండెల్లో చిరస్మరణీయుడు

విఎంఆర్డిఏ, సెప్టెంబర్ 3:    పేదల గుండె చప్పుడు తెలిసిన వ్యక్తి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి యని, అందుకే ఆయన  మరణించినా  వారి గుండెల్లో చిర స్మరణీయుడుగా నిలిచిపోయారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు.     రాష్ట్ర ముఖ్యమంత్రి సర్గీయ డా..వై.ఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ లో 18 అడుగుల  వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని  మంత్రివర్యులు శ్రీనివాస రావు విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు , శాసనసభ్యులతో కలసి  ఆవిష్కరించారు.  అనంతరం జరిగిన సమావేశం లో మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ డా. వై.ఎస్.ఆర్. పాదయాత్ర ద్వారా ప్రజలకు బాగా దగ్గర కావడమే కాక జనరంజకమైన పాలన అందించిన వ్యక్తిగా జనం లో గుర్తుండిపోయారని అన్నారు.  ఉచిత విద్యుత్ ను తొలిసారిగా ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రిగా, ఆరోగ్యశ్రీ  ద్వారా పేదలకు ఉచిత వైద్యాన్ని అందించి అభివృద్ధి అంటే ఇది అని నిరూపించిన వ్యక్తని అన్నారు.  రాజశేఖర రెడ్డి గారికి రైతులంటే మక్కువని , జలయజ్ఞం ద్వారా రైతులకు అండగా నిలిచారని  పేర్కొన్నారు.  ఒక ముఖ్యమంత్రి మరణం తో ఎన్నో గుండెలు ఆగిపోయినాయని , అంతటి ప్రజాభిమానిని  గతం లో  ఎన్నడూ చూడలేదని వారి అడుగు జాడల్లోనే నడిచి వారి తనయుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా  వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని  అన్నారు. సున్నిత మనష్కుడు అయినందున జగన్ మోహన్ రెడ్డిని కూడా  ప్రజలు ఆదరించి దీవించారని, నాన్న ఒక అడుగు వేస్తే నేను 10 అడుగులు వేస్తానని ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

సభాధ్యక్షత వహించిన విఎంఆర్డిఏ ఛైర్మన్  ద్రోణంరాజు స్రినివాస రావు మాట్లాడుతూ స్వపక్షం లోనే ప్రతిపక్షంగా వ్యవహరించి, అధిష్టాన్నే ఎదిరించి సంక్షేమ పథకాల అమలులో చిత్తశుద్ధిని చూపరాణి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే నడుస్తూ

అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, వంద రోజుల్లోనే కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది తగదని అన్నారు. ప్రజల్ని ప్రభావితం చేసే వ్యక్తి జగన్ కనుక అతనిని నిలువరించాలనే కుట్ర పన్నుతున్నారని, ముఖ్యమంత్రి గారికి మనమంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. డా..వై.ఎస్.ఆర్. విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియసేశారని అన్నారు.

ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యులు ఏం.వి.వి. సత్యనారాయణ, చోడవరం, పాయకరావు పేట, పెందుర్తి, గాజువాక ల శాసన సభ్యులు ధర్మశ్రీ , గొల్ల బాబూ రావు, అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి తదితరులు దివంగత రాజశేఖర రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు, సంయుక్త కలెక్టర్ లోతేటి శివశంకర్, నగర వై.సి.పి ఇన్ చార్జ్ వంశీ కృష్ణ శ్రీనివాస్, నియోజక వర్గాల ఇన్చార్జ్ లు, వై.సి.పి కార్యకర్తలు, అధికారులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ

